క్లుప్తంగా

18 స్ప్రే మిషన్లు కొనుగోలు

భువనగిరి : మున్సిపాలిటీ పరిధిలో దోమల నివారణ మందు పిచికారీ చేసేందుకు 18 స్ప్రే యంత్రాలు కొనుగోలు చేసినట్లు మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. స్ప్రే మిషన్లను బుధవారం ఆయన పరిశీలించారు. శానిటేషన్ అధికారులకు సమాచారం ఇచ్చి అవసరమైన ప్రదేశాల్లో దోమల నివారణ మందు స్ప్రే చేయించాలని ప్రజలకు సూచించారు. అనంతరం వార్డులకు స్ప్రే మిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

రహదారి విస్తరణపై అపోహలు వద్దు

- మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో చేపట్టనున్న రహదారి విస్తరణపై అపోహలు వద్దని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2010లోనే ఆరు వరుసల రోడ్డుకు సరిపడా స్థలాన్ని సేకరించారన్నారు. రానున్న రోజుల్లో రోడ్డును ఆరు వరుసలుగా విస్తరించిన ప్రభుత్వం కొత్తగా భూసేకరణ చేయబోదన్నారు. ప్రస్తుతం రహదారి ఏ విధంగా ఉందో అదే మాదిరిగా ఉంటుందని తెలిపారు. ప్రజలు, ఇరువైపులా ఉన్న దుకాణాలు, ఇళ్ల యజమానులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. బ్లాక్‌స్పాట్‌ల పునరుద్ధరణలో భాగంగా పట్టణ కేంద్రంలో ఆర్డీఓ కార్యాలయం వెళ్లే దారి నుంచి ఎలిమినేటి మాధవరెడ్డి బీఈడీ కళాశాల సమీపం వరకు 2.45కిలోమీటర్ల వరకు ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందన్నారు. ఆర్డీఓ ఆఫీస్ దారి నుంచి బస్టాండ్ వరకు కట్టరోడ్డు వస్తుందన్నారు. బస్టాండ్ నుంచి పోలీస్‌స్టేషన్ వరకు పిల్లర్లతో ఎలివేటెడ్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందన్నారు. అక్కడి నుంచి బీఈడీ కళాశాల వరకు కట్టతో బ్రిడ్జి వస్తుందన్నారు. భాస్కర్ టాకీస్ ముందు పీయూపీ బ్రిడ్జి (ప్రజలు నడిచేందుకు) కేటాయిస్తారని తెలిపారు. రూ.114కోట్ల నిధులతో చేపట్టనున్న పనులకు ఇప్పటికే టెండర్ పూర్తయ్యిందని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయన్నారు. ఊర చెరువు వరద నీరు దిగువకు వెళ్లేందుకుగాను 2మీటర్ల వెడల్పు, 2మీటర్ల లోతుతో కాలువ నిర్మాణం చేయనున్నామని తెలిపారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో, మంత్రి వెంకట్‌రెడ్డి సహకారంతో మున్సిపాలిటీని మోడల్‌గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.

'కృష్ణవేణి' విద్యార్థులకు జాతీయ స్థాయి ర్యాంకులు



అవార్డులు అందుకుంటున్న విద్యార్థులు

భువనగిరి : హైదరాబాద్‌లో మార్చి 31న నిర్వహించిన సెమ్స్ ఒలంపియాడ్ జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో భువనగిరిలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ర్యాంకులు సాధించారు. జిట్టా ప్రతీక్‌రెడ్డి, సల్వా ఫాతిమా ఫస్ట్, మేద శ్రీ, మనుశ్రీ, సౌమ్యలు 5,7, 8వ ర్యాంకులు సాధించారు. బుధవారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ సైన్స్ ఫేర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జి.ప్రభాకర్ చేతుల మీదుగా విద్యార్థులు అవార్డులు అందుకున్నారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ఆలేరురూరల్ : ఎస్సీల వర్గీకరణ చేపట్టాలని ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొల్లూరి వెంకటేష్ డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ సాధన కోసం చేపట్టనున్న దీక్షకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలో ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గణేష్, గ్యాదపాక మల్లేష్, సుధాకర్, నరేష్, సుదాకర్, ప్రవీణ్, కిరణ్, రాజు పాల్గొన్నారు.

మోటకొండూర్: ఎస్సీ వర్గీకరణ కోసం ఎమార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ చేపట్టిన దీక్షకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను బుధవారం ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో గణేష్, కొల్లూరి వెంకటేష్, మంగపతి, మొగులయ్య ఉన్నారు.

భువనగిరి : ఈ నెల 7న హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద నిర్వహించనున్న దీక్షకు తరలిరావాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ కోర్ కమిటీ సభ్యులు చిలుకమారి గణేష్ అన్నారు. బుధవారం వినాయక చౌరస్తా వద్ద దీక్షకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, చింతల శంకర్,సుగుణ,సీతారాములు, స్వామి,అశోక్ పాల్గొన్నారు.

పాఠశాల భవనం ప్రారంభం

భువనగిరి రూరల్ : మండలంలోని అనంతారం గ్రామంలో మండల ప్రజా పరిషత్ నిధులు రూ.12 లక్షలతో నిర్మించిన పాఠశాల భవనాన్ని బుధవారం జెడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సామల మల్లేశం, మాజీ సర్పంచ్ చిన్నం మల్లికార్జున్, విద్యా కమిటీ మాజీ చైర్మన్ సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బొట్టు మల్లేశం, ప్రధానోపాధ్యాయుడు రంగ రాజన్, వినోద, మధు, ర్యాకల శ్రీనివాస్, బొబ్బల మీనారెడ్డి, వినోద్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మండల పరిధిలోని నేలపట్ల గ్రామంలో మండల పరిషత్ నిధులు రూ.2లక్షలతో నిర్మించిన దోబీఘాట్‌ను బుధవారం ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి స్థానిక ఎంపీటీసీ తడక పారిజాత మోహన్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మణి, మల్లయ్య, యాదయ్య, ఇంద్రసేనారెడ్డి ఉన్నారు.

ప్రజా సేవతోనే నాయకులకు గుర్తింపు

భూదాన్‌పోచంపల్లి : ప్రజా సేవతోనే ప్రజల్లో నాయకులకు మంచి గుర్తింపు వస్తుందని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్‌హాల్ లో నిర్వహించిన ఎంపీపీ, జెడ్పీటసీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీల సన్మానోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సన్మానించారు. అదేవిధంగా జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిలు పదవి విరమణ చేయనున్న ప్రజాప్రతినిధులను సన్మానించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ కోట పుష్పలతమల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌తో పాటు ఎంపీటీసీలు బత్తుల మాధవిశ్రీశైలం గౌడ్, చిల్లర జంగయ్య, ఎం. యాదగిరి, రావుల శ్రీదేవిశేఖర్‌రెడ్డి, బందారపు సుమలత లక్ష్మణ్‌గౌడ్, శంకరమ్మకిష్టయ్య, చిలుక బుచ్చయ్య, అమృతమ్మ ధర్మారెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు క్యామ మల్లేశ్, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, ఎంపీడీఓలు భాస్కర్, నరేందర్‌రెడ్డి, తహసిల్దార్ శ్రీకాంత్ రెడ్డి, ఏజాజ్ అలీఖాన్, హరీష్, ఏఈ వెంకటేశం, ఆర్ఐ వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు కందాడి భూపాల్‌రెడ్డి, అందెల లింగంయాదవ్, కొల్పుల అమరేందర్, తడక వెంకటేశం, పాక మల్లేశ్, పాటి సుధాకర్‌రెడ్డి, క్లెం రాఘవరెడ్డి, సామ మధుసూధన్ రెడ్డి, సామ రవీందర్‌రెడ్డి, భారత లవకుమార్, సీత వెంకటేశం, బత్తుల శ్రీశైలంగౌడ్ పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పీ చైర్మన్



రాజాపేట : ప్రజాప్రతినిధులను సన్మానిస్తున్న అధికారులు



మోటకొండూర్: ప్రజాప్రతినిధులను సన్మానిస్తున్న వివిధ శాఖల అధికారులు



గుండాల : ఎంపీపీని సన్మానిస్తున్న నాయకులు, అధికారులు



సంస్థాన్‌నారాయణపురం : ఎంపీపీని సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం

భువనగిరి రూరల్ : పట్టణంలో బుధవారం ఎంపీపీ నరాల నిర్మల పదవి విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ఎంపీపీని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్య, వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, రాంపల్లి కృష్ణ, సామల వెంకటేశం, ఉడుత శారద, కంచి లలిత, బొక్క కొండల్ రెడ్డి, పాశం శివానంద్ పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, జెడ్పీటీసీ చామకూర గోపాల్ గౌడ్, వైస్ ఎంపీపీ కాయితి శ్రీనివాస్‌రెడ్డిలతోపాటు ఎపీటీసీలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నాగవేణి, ఎంపీఓ దినకర్, ఎంపీటీసీలు దాచపల్లి రాజు, బుడిగె రేణుక, కవిత, బొద్దుల మౌనిక, లేగల శ్రీలత, పారుపల్లి సుమలత పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ పైళ్ల ఇందిర అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీ టీసీలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టెస్కాబ్ మాజీ వైస్ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, ఎంపీపీ పైళ్ల ఇందిర, జెడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, ఎంపీడీఓ ఇందిర, ఎంపీఓ కిషన్, సూపరింటెండెంట్ యశోద, ఎంపీటీసీలు అంజిరెడ్డి, పద్మ, మల్లేష్‌గౌడ్, స్వప్న, జ్యోతిలక్ష్మి పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ గుత్తా ఉమాదేవి, జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి, ఎంపీటీసీలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్, తహసీల్దార్ కృష్ణ, సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రెడ్డి, ఏఓ ఉమారాణి, ఏఈ అనూష, ఏపీఎం యాదయ్య, ఏపీఓ ప్రశాంతి, నరేష్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

గుండాల: ప్రజా సేవతోనే సంతృప్తి కలుగుతుందని ఎంపీపీ తాండ్ర అమరావతి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం ప్రజాప్రతినిధులను సన్మానించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎంపీపీ పరీక్ష ప్యాడ్‌లను అందజేశారు. మండల పరిషత్ కార్యాలయానికి వెల్మజాల ఎంపీటీసీ సంగి అలివేలు భర్త సంగి వెంకటాద్రీ జ్ఞాపకార్థం మైక్ సెట్‌ను ఎంపీడీఓకు అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ కొలుకొండ లక్ష్మీరాములు, ఎండీ ఖలీల్, ఎండీ షఫ్‌ఉద్దీన్, జలకుమారీ, దేవిక పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట : ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలను ఆయన సన్మానించారు. అనంతరం మండలంలోని ఇస్కిళ్ల, కక్కిరేణి, ఎన్నారం, పల్లివాడ, దుబ్బాక గ్రామాల్లో సీసీరోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆయా కార్యక్రమాల్లో కార్యక్రమంలో ఎంపీపీ పూస బాలమణిబాలనర్సింహ, జెడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్మోహన్, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, నార్మాక్స్ డైరెక్టర్ మందడి ప్రభాకర్‌రెడ్డి, పీఏసీఎస్‌చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి, ఎంపీటీసీలు గొరిగె నర్సింహ, ఎండీ రెహాన్, వనం హర్షిని, బడుగు రమేష్, ఎర్రోళ్ల లక్ష్మమ్మ, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, గోగు పద్మ, మదూరి జ్యోతీ, గాదె పారిజాత, ఏనుగు పుష్ప, తహసీల్దార్ సి. లాల్‌బహదూర్, ఎండీడీఓ బి.యాకుబ్‌నాయక్, సిరిగిరెడ్డి మల్లారెడ్డి, వెంకటరాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, పూస బాలకిషన్, పున్న రమేష్, గుత్తా నర్సిరెడ్డి, లక్ష్మీనర్సు, గోదాసు శిరీషపృథ్వీరాజ్, కడమంచి సంధ్య, ప్రకాష్, గిరెడ్డి మల్లారెడ్డి, గంగుల వెంకటరాజిరెడ్డి, పున్న రమేష్ పాల్గొన్నారు.



ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలను సన్మానిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

వలిగొండ : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఆరూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జెడ్పీ నిధులతో నిర్మించిన అదనపు తరగతి గదిని ప్రారంభించారు. అదేవిధంగా పలు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులన ప్రారంభించారు. అనంతరం నరసాయగూడెంలో నిర్వహించి ప్రజాప్రతినిధులు పదవి విరమణ సన్మానోత్సవంలో పాల్గొని వారిని సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ నూతి రమేష్, జెడ్పీటీసీ వాకిటి పద్మా అనంత రెడ్డి, వైస్ ఎంపీపీ బాత రాజు, ఉమా బాల్ నర్సింహ, పాశం సత్తిరెడ్డి, గరిసె రవి, తుమ్మల యుగంధర్ రెడ్డి, గూడూరు శివకాంత్ రెడ్డి, గూడూరు శ్రీధర్ రెడ్డి, తుమ్మల వెంకట్ రెడ్డి, సోలిపురం సాగర్ రెడ్డి, జక్క వెంకట్ రెడ్డి, కేసరి రాం రెడ్డి, సురకంటి వెంకట్ రెడ్డి, కంకల కిష్టయ్య పాల్గొన్నారు.



వలిగొండ : ఆరూర్‌లో అదనపు తరగతి గదిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్ రెడ్డి

బీబీనగర్: అభివృద్ధి పనులకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం శ్రీయాం ల్యాబ్ పరిశ్రమ ఆధ్వర్యంలో నిర్మించిన అంగన్‌వాడీ భవనం , మున్నూరు కాపు సంఘం భవనాన్ని ఆయన ప్రారంభించారు. అలాగే ఓపెన్ జిమ్ ఏర్పాటుకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్‌గౌడ్, జెడ్పీటీసీ ప్రణీతాపింగళ్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, భార్గవ్, భాగ్యలక్ష్మీశ్రీనివాస్, అక్బర్ పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని కూనూరు గ్రామంలో ఏర్పాటు చేసిన బస్ షెల్టర్‌ను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. అనంతరం ఎంపీటీసీ పాశం శివానంద్ వాటర్ క్యాన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తోటకూరి వెంకటేశ్ యాదవ్, నుచ్చు నాగయ్య, పాశం జహంగీర్, శ్రీనివాస్ చారి, కష్టారెడ్డి, బొల్లెపల్లి అశోక్, ఆవేజ్ చిస్తీ, యాదగిరి, జిలుగు సతీష్ పవన్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

యాదగిరిగుట్ట రూరల్: కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని చొల్లేరు గ్రామంలోని కురుమ సంఘం భవనానికి శంకుస్థాపన, మహబూబ్‌పేటలో సీసీ రోడ్డు శంకుస్థాపన, మల్లిగూడెం గ్రామంలో ప్రాథమిక పాఠశాల అదనపు భవన నిర్మాణాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, ఎంపీటీసీ కొక్కల కొండ అరుణ, కానుగు బాలరాజ్ గౌడ్, మాజీ సర్పంచ్‌లు తోటకూరి బీరయ్య, గడ్డం యాదయ్య, స్వరూప, చేపూరి సత్తిరెడ్డి, చిన్నం శ్రీను, గాజుల రవికుమార్ పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట : మల్లిగూడెంలో పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

బునాదిగాని కాల్వ పనులు పూర్తి చేయిస్తా

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం), మోత్కూరు మండలాలకు సాగు నీరు అందించడానికి ని ర్మిస్తున్న బునాదిగానికాల్వ పూర్తి చేస్తానని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం మండలంలోని పల్లెర్లలో మహిళా సంఘబంధం నిర్మాణ పనులకు, సిద్ధాపురంలో యాదవ సంఘం భవన నిర్మాణ పనులకు, మండల కేంద్రంలో ఏనుగు ఇంద్రారెడ్డి కాలనీలో రక్షిత మంచినీటి పథకం పనులకు జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మ, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, మండల ప్రత్యేక అధికారి రాజారామ్, వైస్ ఎంపీపీ బాషబోయిన పద్మ, ఎంపీటీసీలు యాస కవిత, సోలిపురం ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ఆత్మకూరు(ఎం): గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని పలువురు ప్రజా ప్రతినిధులు అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. ఎంపీపీ తండ మంగమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల ప్రత్యేక అధికారి రాజారామ్, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, వైస్‌ఎంపీపీ బాషబోయిన పద్మ, ఎంపీటీసీ యాస కవిత, ఎంపీడీఓ ఎండి నిరంజన్‌వలీ, డిప్యూటీ తహసీల్దార్ షఫీయొద్దీన్, ప్రభాకరరెడ్డి, జోత్స్న, ఏపీఓ రమేష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగసాయి, ఎంపీఓ పద్మావతి పలువురు అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి



కొబ్బరికాయలు కొడుతున్న నాయకులు

యాదగిరిగుట్ట: ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి వైకుంఠద్వారం వద్ద కోమటిరెడ్డి యువసేన నాయకులు బుధవారం వెయ్యి కొబ్బరికాయలు కొట్టారు. కార్యక్రమంలో ధరావత్ సతీష్ నాయక్, వడ్లోజు వెంకటేష్ విక్రమ్, నాగరాజు, రాజేష్, ఈశ్వర్ తదితరులున్నారు.

సంక్షిప్త సమాచారం

రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభం

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట నుంచి పాతగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయానికి వెళ్లే ప్రధాన రహదారి మరమ్మతు పనులను బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అజయ్‌కుమార్‌రెడ్డి, బబ్బూరి శ్రీధర్, బిట్టు హరీష్, సాయి, నరసింహ పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాల పరిశీలన

అడ్డగూడూరు : మండల పరిధిలోని మానాయికుంట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను బుధవారం ఏఐఎస్ఎఫ్ నాయకులు సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు. ఆయన వెంట ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ శివరాజ్ ,చరణ్ ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

వలిగొండ : అనారోగ్యంతో బాధపడుతున్న మండలకేంద్రానికి చెందిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యుడు జొర్క వెంకటేశంను బుధవారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు పరామర్శించారు. బాధిత కుటుంబానికి రూ. 29,200 ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సోమనబోయిన సతీష్, బోళ్ల రాం చెంద్రమ్, బోళ్ల సుదర్శన్, బుంగమట్ల శంకరయ్య, తాళ్ల సత్యనారాయణ, పిట్టల ఆంజనేయులు పాల్గొన్నారు.

మోత్కూరు : ఎంపీ ఎన్నికల సందర్భంగా మున్సిపాలటీ పరిధిలో నిర్వహించిన కాంగ్రెస్ ర్యాలీ పాల్గొనేందుకు వచ్చిన గడి బజారుకు చెందిన కనుక లక్ష్మిని కారు ఢీ కొట్టడంతో తొంటి ఎముక విరిగింది. కాగా గాయపడిన వృద్ధురాలికి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రకటించిన రూ. 50 వేలను బుధవారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగొని రామ చంద్రు గౌడ్, బాలయ్య , రాజు, వెంకటనర్సు, నరేంద్రర్ రెడ్డి పాల్గొన్నారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

భువనగిరి రూరల్ : రూ.2లక్ష పంట రుణాలు మాఫీ చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలపడంపై హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం మండలంలోని బస్వాపురం గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల, మాజీ ఎంపీటీసీ మచ్చ మారుతి నర్సింహగౌడ్, మాజీ ఉపసర్పంచ్ మోత్కుపల్లి యాదగిరి, ఉడుత నరేష్, అన్నంపట్ల బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

బాసర ట్రిపుల్‌ఐటీకి విద్యార్థుల ఎంపిక

రామన్నపేట : మండలంలోని వెల్లంకి ఉన్నతపాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు టి.సురేందర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాసర ట్రిపుల్‌ఐటీ ప్రకటించిన ఎంపిక జాబితాలో 10వ తరగతి పరీక్షల్లో 9.8 జీపీఏ సాధించిన తలారి జ్ఞానేశ్వర్, 9.7జీపీఏ సాధించిన బుడ్డ శ్రీవల్లి ఉన్నారని తెలిపారు.

భారత్‌బంద్‌ను జయప్రదం చేయాలి

భూదాన్‌పోచంపల్లి : నీట్ పరీక్ష పేపర్ లీకేజీని నిరసిస్తూ గురువారం పలు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన భారత్‌బంద్‌ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రావుల అనిల్ అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు బంద్ పాటించి సంపూర్ణ మద్దతు తెలపాలని కోరారు.

యాదగిరిగుట్ట: నీట్ పరీక్ష పేపర్ లీకేజీ పై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కేంద్రం తీరును నిరసిస్తూ గురువారం నిర్వహించనున్న భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్ పిలుపునిచ్చారు. యాదగిరిగుట్ట పట్టణంలో బుధవారం నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో వెంకటేష్, తోటకూరి రాజశేఖర్, అనంతుల నర్సింహ, పి.మహేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్యామాప్రసాద్ ముఖర్జీని ఆదర్శంగా తీసుకోవాలి

చౌటుప్పల్ : ప్రతిఒక్కరూ శ్యామాప్రసాద్ ముఖర్జీని ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, అసెంబ్లీ ఇన్‌చార్జ్ దూడల భిక్షంగౌడ్ అన్నారు. శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతి పక్షోత్సవాలను పురస్కరించుకుని బుధవారం పట్టణ కేంద్రంలోని బస్టాండ్ వద్ద శుభ్రత–పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఆలె చిరంజీవి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, కార్యక్రమ జిల్లా ప్రతినిధి కొప్పుల యాదిరెడ్డి, నాయకులు ముత్యాల భూపాల్‌రెడ్డి, పాలకూర్ల జంగయ్య, దాసోజు భిక్షమాచారి, భిక్షపతి, వెంకటేశం, గోశిక పురుషోత్తం, బడుగు కృష్ణ, కట్ట కృష్ణ, కడగంచి శ్రీనివాస్, సురేష్, శివప్రసాద్, కొండల్, శ్రీశైలం, భానుప్రకాష్, నరహరి, ధనుంజయ్య పాల్గొన్నారు.



చౌటుప్పల్ : వీధులను శుభ్రం చేస్తున్న బీజేపీ నాయకులు



ఆలేరురూరల్ : బస్టాండ్ ఆవరణలో చెత్త చెదారాన్ని ఎత్తుతున్న నాయకులు

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

భూదాన్‌పోచంపల్లి : ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధానకార్యదర్శి పడమటి జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని శివారెడ్డిగూడెం గ్రామంలో డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వారోత్సవాల్లో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వీధులను శుభ్రం చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గుండ్ల రాజుయాదవ్, కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మేకల చొక్కారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు భగవంత్‌రెడ్డి, నాయకులు సుర్వి శ్రీనివాస్‌గౌడ్, సీత లక్ష్మయ్య, మేకల రవీందర్‌రెడ్డి, చింతల ఉపేందర్, బుచ్చయ్య, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నియంత్రణకు కృషి చేయాలి

రాజాపేట : ప్లాస్టిక్ నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు యాట పెంటయ్య అన్నారు. డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ పక్షోత్సవాల్లో భాగంగా మండలం కేంద్రంలో బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో క్లీన్ ఇండియా.. హెల్త్ ఇండియా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దాచేపల్లి రాజు, గవ్వల సిద్ధేశ్వర్, గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు శీను నాయక్, మార్కశివ, శ్రీనివాస్, లక్ష్మణ్, శంకర్, సత్యనారాయణ, శేఖర్ రెడ్డి శ్రీనివాస్, కాజా, మణి కుమార్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత సమాజం అందరి బాధ్యత

వలిగొండ : ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం అందరి బాధ్యతని బీజేపీ మండల అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ అన్నారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ పక్షోత్సవాల్లో భాగంగా బుధవారం బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో శ్రమదానం చేశారు. కార్యక్రమంలో రాచకొండ కృష్ణ, బచ్చు శ్రీనివాస్, అమరేందర్, మహేష్, వెంకటేశం, నాగరాజు, వెంకటేశం, నరేష్, శ్రీధర్, సంతోష్ పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో శ్రమదానం

రామన్నపేట : శ్యామాప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ పక్షోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో బుధవారం బీజేపీ నాయకులు శ్రమదానం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల ఆవరణను శుభ్రం చేసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో పార్టీ పార్లమెంట్ కన్వీనర్ బందారపు లింగస్వామి, దళితమోర్చా రాష్ట్ర ప్రధానకార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, మండల అధ్యక్షుడు పల్లపు దుర్గయ్య, తాటిపాముల శివక్రిష్ణ, వనం అంజయ్య, బండ మధుకర్ రెడ్డి, సుర్వి మల్లేశం, మద్దెపురి ఐలయ్య, కంభంపాటి శివరంజన్, రావుల నరేష్, సురేష్, శివకుమార్, రాపర్తి గణేష్ , అజయ్ పాల్గొన్నారు.

మోత్కూరు : శ్యామాప్రసాద్ ముఖర్జి బలిదాన్ దివస్ పక్షోత్సవాల్లో బుధవారం ఆధ్వర్యంలో శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా చెరువులో పేరుకపోయి ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షుడు పోచం సోమయ్య, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, గౌరు శ్రీనివాస్ మల్లేష్, మోహన్‌రెడ్డి యాకేష్, దశరథ, మచ్చగిరి, రమణ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలో శ్యామాప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ పక్షోత్సవంలో భాగంగా బుధవారం బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శ్రమదానం చేశారు. స్థానిక బస్టాండ్ ఆవరణను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చిరిగె శ్రీనివాస్, తునికి దశరథ, క్లెం రాజు, నరేందర్, మురళి, సందీప్, సదానందం, శంకర్, పసునూరి వీరేశం, శ్రీనావాస్, స్వామి పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ పక్షోత్సవాల్లో భాగంగా యాదగిరిగుట్ట పట్టణంలోని పాతగుండ్లపల్లిలో గల పురాతన రామాలయం, శివాలయంలో బుధవారం క్లీన్ ఇండియా.. హెల్త్ ఇండియా కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ ఉట్కూరి అశోక్, అచ్చయ్య, రచ్చ శ్రీనివాస్, చంద్రమౌళి, బుచ్చిబాబు, వాల్మీకి అజయ్, ఆకుల దేవేందర్, సురేష్, రాము, విజయ్, శివరాత్రి శ్రీశైలం, శ్రీను, వంశీ పాల్గొన్నారు.

రాష్ట్రంలో వ్యవసాయ సంక్షోభం



మాట్లాడుతున్న గొంగిడి మహేందర్‌రెడ్డి

మోటకొండూర్: కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో వ్యవసాయ సంక్షోభం నెలకొందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో అభిప్రాయ సేకరణ కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా రైతులకు వెంటనే రైతుబంధు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుడగాని హరిశంకర్‌గౌడ్, జెడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, బొట్ల యాదయ్య, బీస కృష్ణంరాజు గౌడ్, రాంచంద్రారెడ్డి, భూమండ్ల ఐలయ్య, నవీన్‌రెడ్డి, మంత్రి రాజు, జివిలికపల్లి వెంకటేష్, నర్సింగ్ యాదవ్, మల్లేష్ పాల్గొన్నారు.

ఆటో కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ పోరాటం

భువనగిరి : ఆటో కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాటం చేస్తుందని ఆటో, ట్రాన్స్‌పోర్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందారపు వెంకటేశం అన్నారు. గురువారం స్వర్ణగిరి దేవాలయం, శ్రీ రేణుకాఎల్లమ్మ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన ఆటో యూనియన్ జెండా దిమ్మెను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, యానాల దామోదర్ రెడ్డి, తిరుమలేష్, రాములు పాల్గొన్నారు.

'రైతు భరోసా'పై అభిప్రాయ సేకరణ

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని గుజ్జ, సంస్థాన్ నారాయణపురం పీఏసీఎస్‌లలో బుధవారం రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహకార శాఖ జిల్లా అధికారి నాగమణి, పీఏసీఎస్ చైర్మన్‌లు జక్కడి జంగారెడ్డి, దోడ యాదిరెడ్డి, ఏఓ ఉమా రాణి, సీఈఓలు శేఖర్, రాంరెడ్డి, డైరెక్టర్‌లు బోడ్డుపల్లి గాలయ్య, ముత్యాల అంజయ్య, కిషన్, పెంటయ్య, జంగయ్య, పాపమ్మ, పారిజాత పాల్గొన్నారు.

రామన్నపేట : మండలం కేంద్రంలో బుధవారం రామన్నపేట పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు భరోసాపై రైతుల నుంచి అభిప్రాయాలను సేకరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, ఏడీఏ దేవ్‌సింగ్ , వైస్‌చైర్మెన్ అంబటి దేవేంద్రమ్మరవీందర్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ నాగటి ఉపేందర్, ఎంపీటీసీలు ఎండీ రెహాన్, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, సీసీబ్యాంక్ మేనేజర్ రవిందర్‌కుమార్, డైరెక్టర్లు కన్నెకంటి వెంకటేశ్వరాచారి, కల్లూరి ధనమ్మనాగేష్, పిట్ట విజయ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆస్పత్రిస్థాయిని పెంచాలి

రామన్నపేట : రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రి స్థాయిని వంద పడకలకు పెంచాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ డిమాండ్ చేశారు. బుధవారం రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రిన్ని సందర్శించారు. రోగులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. నూతన భవనం నిర్మాణం కోసం వేసిన శిలాఫలకంపై నల్లగుడ్డ కప్పి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మేక అశోక్‌రెడ్డి, జెల్లెల పెంటయ్య, వెంకటేశం, ఉపేందర్, లక్ష్మమ్మ, రమేష్, కూరెళ్ల నర్సింహాచారి, నరేందర్, మీర్ ఖాజా, విజయభాస్కర్, రవిందర్‌రెడ్డి, బావండ్లపల్లి సత్యం, అంజయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అదనపు తరగతి గది ప్రారంభం



అదనపు తరగతి గదిని ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్మన్, ఎంపీపీ, జెడ్పీటీసీ

బీబీనగర్: మండలంలోని జమీలాపేట గ్రామంలోని పాఠశాలలో జెడ్పీ నిధులతో నిర్మించిన అదనపు తరగతి గదిని బుధవారం జెడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం బీసీ కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్‌గౌడ్, జడ్పీటీసీ ప్రణీతాపింగళ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రేమలతసుభాష్‌రెడ్డి, ఎంపీటీసీ విజయలక్ష్మీ పాండురంగం పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని బస్వాపూర్ గ్రామంలో జెడ్పీ నిధులతో నిర్మించిన యాదవ సంఘం భవనాన్ని బుధవారం జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల, వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, జెడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్య, కాటిక జంగయ్య, మచ్చ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

మీటింగ్ హాల్..

భూదాన్‌పోచంపల్లి : మండల పరిషత్ కార్యాలయంలో రూ. 9లక్షలతో నిర్మించిన మీటింగ్ హాల్‌ను బుధవారం ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్ యాదవ్, ఎంపీడీఓ భాస్కర్, ఏఈ వెంకటేశం, ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షురాలు బత్తుల మాధవిశ్రీశైలంగౌడ్, ఎంపీటీసీలు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.